

# నవభూమి మెదక్

అనుబంధం

11 సెప్టెంబర్,2024 బుధవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


ముంపు బాధితులకు

# అండగా ఉంటాం

వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**సంగారెడ్డి–నవభూమి :** ఇటీవల కురిసిన వర్షాలకు సంగారెడ్డి జిల్లాలో ముంపునకు గురైన బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సోమవారం సంగారెడ్డిలోని రెవెన్యూ కాలనీ, శ్రీచక్ర కాలనీలను మాజీఎమ్మెల్యే జగ్గారెడ్డితో కలిసి సందర్శించారు.ఆయా కాలనీలు వరద నీటిలో ఉండడంతో నీటి పారుదల శాఖ, మున్సిపల్ శాఖల అధికారులపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కాలనీలకు వరద రాకుండా చర్య లు తీసుకోవాలని నీటి పారుదల శాఖ, మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. పట్టణానికి ఆనుకొని ఉన్న ఎర్రకుంట, చంద్రయ్య కుంటల్లో వరద కాలువలు పూడుకపోవడం, ఎర్రకుంట తూము చిన్నగా ఉండడం, అధిక వర్షాలతో వరద బయటకు వెళ్లకుండా కాలనీలోకి ప్రవేశించి దాదాపు 130 ఇండ్లల్లోకి చేరిందన్నారు.వెంటనే తగిన చర్యలు చేపట్టాలని, మరోసారి వరద ఇండ్లల్లోకి రాకుండా చూడాలన్నారు. మంత్రి వెంట సంగారెడ్డి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నీటి పారుదలశాఖ, మున్సిపల్ శాఖల అధికారులు ఉన్నారు. అనంతరం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశమైన మంత్రి అధిక వర్షాల వల్ల ఎదురవుతున్న సమస్యలపై సమీక్షించారు.

# గాడి తప్పిన రేవంత్ పాలన

■ఎంపీ రఘునందన్‌రావు

**సిద్దిపేట–నవభూమి :** రేవంత్‌రెడ్డి పాలన గాడి తప్పిందని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. సోమవా రం సిద్దిపేట ఎన్జీవోస్ భవన్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయ న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ.. వినాయక చవితి సమయంలో పోలీస్ కానిస్టేబుల్‌ను కూడా బదిలీ చేయరు. కానీ, పోలీస్ కమిషనర్లను మార్చుతున్నారన్నారు.ఎం ఐఎం, అసదుద్దీన్ మెప్పు కోసం హైదరాబాద్ సీపీని ట్రాన్స్‌ఫర్ చేశారని ఆగ్ర హం వ్యక్త చేశారు. హైడ్రా రాజకీయాల కోసం కాకుండా ప్రకృతి పరిరక్షణకు పనిచేయాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రా చట్టంలో మార్పులు చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. హైడ్రాలో ఏ విధమైన మార్పులు చేయకుండా యాథావిధిగా కొనసాగించాలని సూచించారు. బీజేపీ సా మాన్య కార్యకర్తను కూడా నాయకుడిగా ఎదిగేలా ప్రోత్సహిస్తుందన్నారు.దేశ అవసరాల కోసం ప్రధాని మోదీ నూతన చట్టాలను తెచ్చారన్నారు. దేశ సంస్కృతిని కాం గ్రెస్, కమూనిస్టు పార్టీలు తుంగలో తొ క్కాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహ న్‌రెడ్డి, నాయకులు సుభాష్‌చందర్, శం కర్, రామచందర్‌రావు, గోనే మార్కండేయులు, బాలేశ్‌గౌడ్, విభీషణ్‌రెడ్డి, గురువారెడ్డి, ఉపేందర్‌రావు, నరేశ్ తదితరు లు పాల్గొన్నారు.



విజ్ఞప్తులు సత్వరమే

# పరిషరించేలా చర్యలు

**మెదక్–నవభూమి :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా ప్రజావాణిలో వచ్చిన విజ్ఞప్తులు, వినతులు, అర్జీలు, సమస్యలను సంబంధిత శాఖల అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు వెంటనే పరిషరించాలన్నా రు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన ప్రజల నుంచి 125 దరఖాస్తులు స్వీకరించారు.అందులో రైతు పంట రుణమాఫీకి సంబంధించి 40, ధరణికి సంబంధించి 30, పింఛన్లకు సంబంధించి ఒండు పడకల గదుల ఇండ్ల కోసం 8, ఇతరత్రా 43 దరఖాస్తులు స్వీకరించారు.



# ప్రాణాలైనా ఇస్తాం.. భూములివ్వం



**సంగారెడ్డి–నవభూమి :** అవసరమైతే ప్రాణాలు ఇస్తాం.. కానీ భూములు మాత్రం ఇవ్వమని న్యాల్‌కల్ మండలం డప్పూర్, మాల్గి, వడ్డీ గ్రామాల రైతులు పెద్దఎత్తున నినదించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్‌కల్ మండలంలో రాబోతున్న ఫార్మా విలేజ్, లైఫ్ సైన్సెస్ హబ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఆయా గ్రామాల రైతులు సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ఫార్మా విలేజ్ మాకోద్దని నినాదాలు చేశారు.కలెక్టర్ వచ్చేవరకు కదిలేది లేదని మొండికేశారు. డీఎస్పీ సత్యనారాయణ వారించినా వారు వినలేదు. దీంతో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అక్కడికి వచ్చి నచ్చుజెప్పే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం దృష్టికి మీ సమస్యను తీసుకెళ్తామని చెప్పారు. ఈ ధర్నాకు సంఘీభావం తెలిపిన జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు మాట్లాడుతూ న్యాల్‌కల్ మండలంలోని డప్పూర్, మల్గి, వడ్డీ గ్రామా ల్లో భూమిని సేకరించేందుకు వీల్లేదన్నారు.భూసేకరణ చట్టం 2013 ప్రకారం రాష్ట్రంలో 90శాతం భూమి సాగుకు పనికిరాని, 10శాతం భూమి సాగుకు అనుకూలమైన భూమిని సేకరించవచ్చని, అయితే న్యాల్‌కల్ మండలంలో అందుకు పూర్తి వ్యతిరేకంగా ఉన్నదన్నా రు. ఫార్మా సిటీ కోసం ప్రతిపాదించిన 2003 ఎకరాల్లో 1702 ఎకరాలు, అంటే దాదాపు 85శాతం సాగుకు అనుకూలంగా భూమి ఉన్నదని వివరించారు. ఇందు లో 15శాతం 301 ఎకరాలు మూడు పంటలు పండే భూమి ఉన్నదని పేర్కొన్నారు.భూసేకరణ చట్టం 2013కు వ్యతిరేకంగా గ్రామ సభలు పెట్టకుండా పంచాయతీ కార్యాలయంలో నోటీసులు అతికించడం సరికాదన్నారు. ఇక్కడ ఫార్మాసిటీ నిర్మిస్తే ఆయా గ్రామాల గుండా కాలుష్యం నీరు ప్రవహించి మంజీరా ద్వారా జహీరాబాద్, అందోల్, సంగారెడ్డి నియోజకవర్గాలకూ ప్రమాదం పొంచి ఉన్నదని వాపోయారు. ఇప్పటికే పిరమల్ ఫార్మా కంపెనీ కాలుష్యం బాధలు అనుభవిస్తున్నామని, కొత్తగా ఫార్మా కంపెనీలు పెట్టొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

**బతుకుదెరువును ఆగం చేయొద్దు**

భూమిని నమ్ముకొని బతుకుతున్నామని, తమ బతు కు తెరువు మీద దెబ్బకొట్టవద్దని ఆయా గ్రామాల రైతులు పేర్కొంటున్నారు. వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్నామని, వ్యవసాయంతోపాటు పాడి పశువులు, గొర్రెలు, మేకల పంపకంతో జీవనం సాగిస్తున్నామని చెప్పారు. భూమి, నీరు, గాలిని కలుషితం చేసి కాలుష్యం కోరల్లోకి తమను నెట్టే ఫార్మా సిటీకి భూములు ఇవ్వబోమని స్పష్టం చేశారు. ఫార్మా సిటీ కోసం ప్రభుత్వం ప్రతిపాదించిన భూమి గుండా తమకు తాగు,సాగునీరు అందించే చెరువు, చాకలి వాగు, కోట వాగు, నక్కల, న్యాల్‌కల్ వాగులు ఈ గ్రామాల గుండా వెళ్లి చెనెగపల్లి ప్రాజెక్టు ఎగువన కలుస్తాయని పేర్కొన్నారు. ఫార్మాసిటీతో శాశ్వతంగా భూ ములు కోల్పోవడంతోపాటు బోరు బావులు పోతాయని, తమ జీవితాలు రోడ్డు పాలవుతాయని, వెంటనే ఫార్మా కంపెనీల నిర్మాణ ప్రతిపాదనలు విరమించుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. ధర్నాలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, రైతు సంఘం నాయకులు జయరాజు, మాణిక్యం, ఆయా గ్రామాల నాయకులు, రైతులు రవీందర్, రవికుమార్ తదితరులు పా ల్గొన్నారు.

**ఎట్ల బతకాలే..**

ప్రభుత్వం ఫార్మా సిటీ ప్రతిపాదనలు వెనక్కి తీసుకోవాలి. మా భూములు కంపెనీలకు ఇస్తే మేము ఎట్ల బతికేది. పంట పొలాలను సాగు చేసుకుంటేనే జీవిస్తున్నాం. భూములు లాక్కుంటే మేము, మా పిల్లల పరిస్థితి ఏమిటీ. డప్పూర్‌లో 1503 ఎకరాలు, మల్గి, వడ్డీ గ్రామాల్లో 250 ఎకరాల చొప్పున భూమిని తీసుకుంటే.. ఇక్కడి ప్రజలు ఎక్కడికి పోవాలే. న్యాయంగా ఆలోచించి ఆ కంపెనీలను రాకుండా చూడండి.

**మా అందరి భూమి పోతుందంట..**

మేము ఐదుగురు అన్నదమ్ములం. మా అందరికి కలిపి దాదాపు 16 ఎకరాల భూమి ఉన్నది. ఫార్మా కంపెనీలతో మా అందరి భూమి పోతే.. మేము ఎక్కడికి పోవాలే. భూమే మా జీవనాధారం. మా భూమి కంపెనీకు ఇస్తే ఐదు కుటుంబాలు రోడ్డున పడ్డట్టే. ప్రభుత్వం దయచేసి మా భూముల జోలికి రావద్దు.

**మూడున్నర ఎకరాలు పోతేరోడ్డున పడుతం..**

డప్పూర్‌లో నాకు మూడున్నర ఎకరాల భూమి ఉన్నది. ఉన్న భూమి మొత్తం ఈ ఫార్మా కంపెనీలకు ఇచ్చి నేను, నా పిల్లలు ఏమి కావాలి. ఇప్పటికే ఎన్నో కష్టాలకు ఎదురొడ్డి భూమిని సాగు చేసుకుంటున్నా. ప్రభుత్వం భూమి గుంజుకుంటే నా పరిస్థితి దయనీయమే. నా కుటుంబం రోడ్డున పడుద్ది. ప్రభుత్వం దయ ఉంచి మా భూములు తీసుకోవద్దు.

## న్యాయం చేయడం మన కర్తవ్యం



**సిద్దిపేట-నవభూమి :** అర్జీదారులకు న్యాయం చేయడం మన కర్తవ్యమని సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణిలో భాగం గా అదనపు కలెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, గరిమాఅగర్వాల్‌తో కలిసి అర్జీదారుల నుంచి ఆయన ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలను నేరుగా విన్నవించి పరిష్కరించుకోవడానికి అర్జీదారులు ఎంతో ఆశతో కలెక్టరేట్‌కు వస్తారని, వారందరికీ న్యాయం చేయడం మన కర్తవ్యమని తెలిపారు. అర్జీదారులకు ప్రజావాణిపై నమ్మ కం పెరిగిందని, క్రమక్రమంగా అర్జీదారుల సంఖ్య పెరుగుతుండడంతో అధికారులు ఎంతో ఉత్సాహంతో పని చేయాలన్నారు. భూ సంబంధిత, రెండు పడకగదుల ఇండ్లు, ఆసరా పింఛన్లు, ఇతరత్రా కలిపి 33 దరఖాస్తులు అందాయన్నారు. డీఆర్‌వో నాగరాజమ్మ, అధికారులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు



**కరీంనగర్-నవభూమి :** ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీకి, ఫిరాయింపు ఎమ్మెల్యేలకు చెంపపెట్టు లాంటిదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. శాసనసభా స్పీకర్ పార్టీలకు అతీతంగా నిష్పక్షపాతమైన నిర్ణయం తీసుకున్నప్పుడే ప్రజలు హర్షిస్తారన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. బీఆర్ఎస్ బీ ఫామ్‌పై గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకోవడం.. మళ్లీ ఆ పార్టీ నుంచి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయడం కంటే నీచమైనది ఇంకేది ఉండదన్నారు. రాజకీయాల్లో విలువలు ఎటు పోతున్నాయో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నైతిక, రాజకీయ విలువలను కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌దేనన్నారు. ఫిరాయింపులపై న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కాల్సిన రావడం బాధాకరమని పేర్కొన్నారు. స్పీకర్ నిర్ణయంపై యావత్తు తెలంగాణ ఎదురు చూస్తోందన్నారు. హైకోర్టు తీర్పుపై డివిజన్ బెంచ్‌కు వెళ్తామని, సుప్రీంకోర్టులో తేల్చుకుంటామని కడియం శ్రీహరి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. చేసిన తప్పును కప్పి పుచ్చుకోవడానికి కడియం కోర్టు తీర్పుపై కామెంట్ చేస్తున్నాడని మండిపడ్డారు. మంత్రి పదవి కోసమే రేవంత్‌రెడ్డి పకన దానం నాగేందర్ చేరాడని విమర్శించారు. ఇలాంటి నాయకులకు ఓటు వేసేటప్పుడు ప్రజలు సైతం ఆలోచించాలని సూచించారు.

## సిరిసిల్లకు 'పొంగల్' ఆర్డర్లు

**సిరిసిల్ల-నవభూమి :** గత కేసీఆర్ ప్రభుత్వం బతుకమ్మ పండుగకు కానుకలు ఇచ్చినట్టే.. తమిళనాడు ప్రభుత్వం సంక్రాంతి (పొంగల్)కి మహిళలకు చీరలు, పురుషులకు లుంగీలు పంపిణీ చేస్తున్నది. సిరిసిల్ల నేతన్నల నైపుణ్యం గుర్తించిన తమిళనాడు ప్రభుత్వం, చీరల, లుంగీల తయారీ ఆర్డర్లను దాదాపు పదేళ్లుగా సిరిసిల్లకు ఇస్తూ వస్తున్నది. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా ఇచ్చింది. దాదాపు 30లక్షల చీరెల తయారీకి రెండు నెలల క్రితమే ఆర్డర్లు ఇచ్చింది. ఆంధ్రాకు చెందిన వ్యాపారి రామారావు ఆర్డర్లు తీసుకుని ఇక్కడి కార్మికులు, ఆసాములకు ఉపాధి కల్పిస్తున్నారు. దాదాపు వెయ్యి సాంచాలపై 5.50మీటర్లు ఉన్న చీరలు 150 రంగుల్లో తయారు చేస్తున్నారు. ప్రతిరోజూ 2లక్షల మీటర్ల వస్త్రాలు తయారు చేస్తూ.. ఎప్పటికప్పుడు తమిళనాడుకు తరలిస్తున్నారు. అక్కడే ప్రాసెసింగ్, ప్యాకింగ్ చేస్తున్నారు. ఈ చీరెల తయారీతో వెయ్యి మందికి ఉపాధి లభిస్తుండగా, ఈ ఆర్డర్లతో ఒక్కొక్కరికి 12వేల నుంచి 15వేల వరకు కూలీ వస్తున్నట్టు కార్మికులు తెలిపారు. ఉపాధిలేక ఇబ్బంది పడుతున్న తరుణంలో పొంగల్ చీరలు అండగా నిలిచాయని చెబుతున్నారు.



# నిమ్జ్ రైతులకు 15 రోజుల్లో పరిహారం

**న్యాల్‌కల్-నవభూమి :** నిమ్జ్ ప్రాజెక్టుకు భూ ములు ఇచ్చేందుకు రైతులు ముందుకొస్తే 15 రోజుల్లోనే పరిహారం అందజేస్తామని జహీరాబాద్ నిమ్జ్ ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం హద్నూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హద్నూర్ గ్రామానికి చెందిన 32 మంది రైతులు 112.9/2 ఎకరాల భూములను నిమ్జ్ ప్రాజెక్టుకు ఇచ్చేందుకు అంగీకరించారన్నారు. ప్రభుత్వం భూములు కోల్పోయిన బాధిత రైతులకు పరిహారం కింద రూ.16.83 కోట్లను మంజూ రు చేసిందన్నారు. ఈ నిధులను సంబంధిత రైతు ల బ్యాంకు ఖాతాలో ఆన్‌లైన్ ద్వారా జమ చేస్తామని చెప్పారు. మండలంలోని గ్రామాల్లో రైతులు నిమ్జ్‌కు భూములు ఇవ్వాలని, ఆసక్తి ఉంటే సంబంధిత అధికారులకు అంగీకార పత్రాలను అందజేయాలని సూచించారు. వారికి 15 రోజుల్లోనే ప్రభుత్వం నుంచి పరిహారం అందుతుందని చెప్పా రు. భూములు ఇవ్వకుండా కోర్టుకు వెళ్లిన రైతులు కేసులను విరమించుకోవాల్సి ఉంటుందన్నారు. నిమ్జ్ ప్రాజెక్టుకు భూములు ఇస్తామని అంగీకారపత్రాలను అందజేసే రైతులకు సంబంధించిన ప్రభుత్వ, పట్టా భూములకు ఎకరానికి రూ.15 లక్షల పరిహారాన్ని ప్రభుత్వం



అందజేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో నిమ్జ్ డిప్యూటీ తహసీల్దార్లు గడ్డం జనార్దన్, రాచయ్యస్వామి, అధికారు లు సురేఖ, గ్రామ నాయకులు రాజ్‌కుమార్, షబ్బీర్‌ఖాన్, మహేశ్, నర్సారెడ్డి, గుండారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# భారీగా పంటలకు నష్టం





**సిద్దిపేట-నవభూమి :** ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా రోజంతా వర్షంతో ప్రజ లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. పంట చేళ్లు నీట మునిగిపోతున్నాయి. రహదారులు దెబ్బతిన్నాయి. ఉమ్మడి జిల్లాలో భారీగా పంటలకు నష్టం వాటిల్లింది. సిద్దిపేట జిల్లాలో 4,172 ఎకరాలు, సంగారెడ్డి జిల్లాలో 5,078 ఎకరాలు, మెదక్ జిల్లాలో 500 ఎకరాలకుపైగా పంటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అందిన సమాచారం. ఉమ్మడి జిల్లాలో మొత్తం అన్ని రకాల పంటలు కలిపి సుమారుగా 9,750 ఎకరాలకుపైగా పంటలకు నష్టం వాటిల్లింది. ఇంకనూ పెరిగే అవకాశాలు ఉన్నాయి. పూర్తిస్థాయి అంచనా వివరాలు వస్తే గానీ ఎంత నష్టం జరిగింది అని తెలియరాదని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. విరామం లేకుండా వస్తున్న వర్షాల వల్ల పంట పొలాలపై ప్రభావం పడుతుంది. వాగులు, వంకలు, చెరువులు అలుగులు పారుతున్నా యి. ఫలితంగా వీటి కింద ఉన్న లోతట్టు ప్రాంతా ల్లో ఉన్న పంట చేలల్లోకి నీరు వచ్చి చేరింది. దీంతోపాటు చాల చోట్ల పొలాల్లో నీరు అలాగే ఉండి పోయింది. కొన్ని ప్రాంతాల్లో పొలాల్లో ఇసుక మేటలు వేసింది. నీట మునిగిన చేను మురిగిపోతుంది. ప్రధాన పంటలైన పత్తి, మొక్కజొన్న, వరి, పెసర. సోయాబీన్, మినుము లు తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కూరగాయలు వర్షాలకు కుళ్లిపోతున్నాయి.

**అపార నష్టం తీసుకొచ్చిన వర్షం**

ఉమ్మడి మెదక్ జిల్లాలో వేల ఎకరాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. పాత ఇండ్లు కూలిపోయాయి. బలమైన ఈదురుగాలులతో పెద్ద పెద్ద చెట్లు విరిగి పడుతున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుంది. వాగులు., చెరువులు పొంగిపొర్లుతున్నాయి. పలుచోట్ల వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో దాటే పరిస్థితి లేదు. ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్య లు చేపడుతున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. జిల్లాల్లో వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం జరిగింది. వర్షాలు పంటలకు జీవం అందిస్తాయనుకుంటే అపార నష్టం తీసుకొచ్చాయి. వరి, మొక్కజొన్న, పత్తి, కూరగాయలు తదితర పంటలు బాగా దెబ్బతిన్నాయి. వేల ఎకరాల్లో పంటలకు నష్టం జరిగింది. రాత్రనక, పగలనక రేయింబళ్లు కష్టపడి పంటలను సాగు చేసిన అన్నదాత భారీ వర్షాలతో అతలాకుతలం అయ్యాడు. భారీ వర్షాలతో సాగుచేసిన పంటలు నేల రాలిపోతున్నాయి. వర్షం నీళ్లు పంట చేలల్లో నిలవడం తో పంట కుళ్లిపోతుంది. చేతికి వస్తాయనుకున్న పంట చేనులు నీటిపాలు కావడంతో రైతులు కన్నీంటి పర్యంతమవుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు దీనంగా వేడుకుంటున్నారు. పంటలు సాగు చేసే సమయంలో అప్పులు చేసి పంట పెట్టుబడులు పెట్టారు. ప్రస్తుత ప్రభుత్వం పంట పెట్టుబడి సాయం చేయకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులను నమ్ముకొని వ్యవసాయం చేశారు. తీరా భారీ వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం కలిగిందని, ఇప్పుడు పంటలు చేతికి వచ్చే పరివీస్థితులు లేవని బోరున విలపిస్తున్నారు.

# 'ఇన్‌స్పైర్'పై నిర్లక్ష్యమేల

**కొండపాక-నవభూమి :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లను సందర్శించి సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్ తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని, వంట సామగ్రిని పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మెనూ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న పాముల పుట్టను చూసి ఇది విద్యార్థులకు అత్యంత ప్రమాదకరమని, వెంటనే తొలగించాలని ఆదేశించారు. 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులను ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని కోరగా పాఠశాలలో కోతుల బెడద, పాములు గదుల్లోకి వస్తున్నాయని విద్యార్థులు తెలిపారు. అదేవిధంగా స్నానాలకు వేడి నీరు అందించే విధంగా చూడాలన్నారు. పాఠశాలలో వాలీబాల్ తదితర ఆట వస్తువులు లేవని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన అదనపు కలెక్టర్ వాలీబాల్ కిట్ పంపిస్తానని హామీ ఇచ్చారు. సీజనల్ వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత,డీఈవో శ్రీనివాసరెడ్డి,

# మాఫీ చేయరు.. స్పష్టత ఇవ్వరు



**కరీంనగర్-నవభూమి** : కాంగ్రెస్ ప్రభుత్వం మూడు విడుతల్లో కలిపి ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో 2,37,994 మంది రైతులకు 1,788.77 కోట్ల రుణమాఫీ చేసింది. నిజానికి క్షేత్రస్థాయి పరిస్థితులకు, రుణమాఫీ జరిగిన తీరుకు మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులు, వాటి ద్వారా వచ్చిన నీళ్లు, ముఖ్యంగా కాళేశ్వరం జలాలతో 2018 నుంచి 2023 మధ్య వ్యవసాయం పండుగలా సాగింది. సాగుతోపాటు రైతుల సంఖ్య కూడా బాగా పెరిగింది.ఆ లెక్కన చూస్తే.. ఉమ్మడి జిల్లాలో దాదాపు 7.50 లక్షల మంది రైతులు ఉండగా.. బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న రైతుల సంఖ్య ఐదు లక్షలపైగా ఉన్నట్టు బ్యాంకుల వార్షిక ప్రణాళికను చూస్తే స్పష్టమవుతున్నది. ఆ లెక్కన దాదాపు ఐదు లక్షల మంది రైతుల వరకు రుణమాఫీ జరగాల్సి ఉన్నది. కానీ, ప్రస్తుత రుణమాఫీ చూస్తే 40 నుంచి 50 శాతం మంది రైతులకు కూడా జరగలేదు. ఒక్క కేడీసీసీబీ పరిధిలోనే సుమారు 40 వేల మందికిపైగా రైతులకు రుణమాఫీ వర్తించలేదంటే పరిస్థితి ఎలా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. జాతీయ బ్యాంకుల సంగతి చెప్పనక్కర లేదు. అంతేకాదు, కొన్ని గ్రామాల్లో 40 నుంచి 45 శాతం రుణమాఫీ అయితే.. కొన్ని గ్రామాల్లో 50 శాతం జరిగింది.

**కొనసాగుతున్న అస్పష్ట విధానం**

రుణమాఫీ కాకపోవడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు వ్యక్తమైన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొనడంతో ప్రభుత్వం మరోఎత్తుగడ వేసింది. మాఫీ కాని రైతుల వివరాలు సేకరించేందుకు ఇంటింటా సర్వే చేస్తామని ప్రకటించింది. అందుకోసం కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రభుత్వం చెప్పిన దాని ప్రకారం చూస్తే.. రుణమాఫీ కాని అందరి రైతులకు సంబంధించి సర్వే జరగాలి.కానీ, ప్రస్తుతం అందుకు భిన్నంగా సర్వే నడుస్తున్నది. కేవలం రేషన్‌కార్డు సంబంధమైన సమస్యల ద్వారా మాఫీ కాని రైతుల వివరాలు మాత్రమే సేకరిస్తూ.. మిగిలిన వారి వివరాలు పట్టించుకోవడం లేదు. వ్యవసాయ అధికారులకు ప్రభుత్వం పంపిన జాబితా కూడా కేవలం రేషన్‌కార్డు సంబంధ సమస్యలది మాత్రమే ఉన్నది. నిజానికి రుణమాఫీ కాకపోవడానికి 31 కారణాలున్నాయని స్వయంగా రాష్ట్ర వ్యవసాయశాఖ గుర్తించి ఆ వివరాలను గతంలోనే ప్రభుత్వానికి పంపింది. ఆ లెక్కన 31 అంశాలపై క్లారిటీ ఇస్తూ.. ఆ కారణాలతో రుణమాఫీ కాని రైతుల వివరాలను ప్రభుత్వం సేకరించాలి. కానీ, కేవలం రేషన్‌కార్డువి మాత్రమే సేకరిస్తున్నది.మిగిలిన 30 కారణాలతో రుణమాఫీ కాని వివరాలను ప్రభుత్వం సేకరించడం లేదు. దీంతో సదరు రైతులు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయక తప్పడం లేదు. ప్రధానంగా లక్షలాది మంది రైతులకు నేటికీ మాఫీ ఎందుకు కాలేదో ఏ ఒక్కరూ స్పష్టత ఇవ్వడం లేదు. బ్యాంకుల వద్దకు వెళ్తే.. తాము ప్రభుత్వానికి జాబితా పంపించామని, మాఫీ ఎందుకు కాలేదో తమకు తెలియదని, అది తెలియాలంటే వ్యవసాయ అధికారులను కలువాలని చెబుతున్నారు.

ఇదే విషయంపై వ్యవసాయ అధికారుల వద్దకు వెళ్తే.. తమ వద్ద జాబితాలో పేర్లు లేవని, మాఫీ ఎందుకు కాలేదో తాము చెప్పలేమంటున్నారు. దీంతో ఉమ్మడి జిల్లాలో లక్షలాది మంది రైతులు ఆందోళన చెందుతున్నారు. కలెక్టర్ నిర్వహించే ప్రజావాణి నుంచి మొదలు.. క్షేత్రస్థాయి వ్యవసాయ అధికారి వరకు దరఖాస్తులు చేస్తూ దండం పెడుతున్నారు. మాఫీ చేయాలని కోరుతున్నారు.

**సమీక్షే కరువైంది**

లక్షలాది మంది రైతులకు.. రుణమాఫీ జరగలేదని ఆధారాలతో సహా వెల్లడైనా.. దీనిపై ఒక సమీక్ష నిర్వహించి రైతులకు భరోసా ఇవ్వడంలో ఉమ్మడి జిల్లా మంత్రులు విఫలమవుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. రుణమాఫీ కోసం ఇప్పటికే చాలా చోట్ల ఆందోళనలు, రాస్తారోకోలు జరిగాయి. ఇంకా చాలా చోట్ల నిరసనలు తెలుపుతూ.. బ్యాంకులను ముట్టడిస్తున్నారు. మాఫీ కోసం నేటికీ పోరాటం చేస్తూనే ఉన్నారు.ఈ పరిస్థితుల్లో ఉమ్మడి జిల్లా మంత్రులు, ఒకసారి అధికార యంత్రాంగంతో సమీక్ష నిర్వహించాలి. అసలు రుణమాఫీ ఇంకా ఎంతమందికి కావాల్సి ఉన్నది? ఏ కారణాలతో వాళ్లకు కాలేదు? అందులో మాఫీకి అర్హులు ఎంత మంది ఉన్నారు? లోపాలు బ్యాంకుల వద్ద జరిగాయా..? లేక వ్యవసాయ అధికారుల వద్ద జరిగాయా..? ప్రస్తుతం వస్తున్న దరఖాస్తులను ఎలా పరిగణలోకి తీసుకోవాలి? వాటికి పరిష్కార మార్గాలు ఏమిటి? అన్న వివరాలు తెలుసుకోవడంతోపాటు ఎప్పటిలోగా మాఫీ చేస్తారో ప్రకటించి.. రైతుల్లో భరోసా నింపాల్సిన అవసరమున్నది. కానీ, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఈ దిశగా చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. దీంతో రైతులకు ఎక్కడా భరోసా దొరక్క అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి ఏర్పడుతున్నది.

**సా మాఫీకి ఎవరు బాధ్యత వహిస్తరు?**

మాకు ధర్మారం శివార్ల ఎకరంన్నర పొలం ఉంది. మేం మొలంగూర్ బ్యాంకుల 88 వేల లోన్ తీసుకున్నం. రెండో లిస్టుల మా పేరు రాలేదని అడిగితే మూడో లిస్టుల వస్తది అన్నరు. మూడో లిస్టుల గూడా రాలే. బ్యాంకులకు పోయి అడిగితే తర్వాత వస్తది పోని అన్నరు. మళ్లా కొన్ని రోజులకు బ్యాంకుకు పోయి గట్టిగ అడిగితే వ్యవసాయ అధికారులను అడుగుండ్రి అని చేతులెత్తేసిన్రు. అక్కన్నుంచి వ్యవసాయ అధికార్ల దగ్గరకు పోయి అడిగితే ఇండియన్ బ్యాంకులో లోన్లు తీసుకున్నోళ్ల పేర్లు మా సిస్టంలో చూపిస్తలేదు. మా దగ్గరికి రాకుండ్రి అన్నరు.పనులు మానుకొని బ్యాంకోళ్లు, వ్యవసాయ అధికార్ల వద్దకు తిరుగుడుకే సరిపోతంది. ఓసారి అందరం కలిసిపోయి గట్టిగ అడిగితే ఆధార్ కార్డుల తప్పై రాకపోయినా, రేషన్ కార్డు లేక రాకపోయినా, అన్ని ప్రభుత్వం క్లియర్ చేస్తదని, అందరు రైతులకు రుణమాఫీ చేస్తమని చెప్పిన్రు. నాకు అన్నీ కరెక్టే ఉన్నయ్. అయినా, ఎందుకు మాఫీ కాదు. మేం వీళ్లు వాళ్ల సుట్టూ తిరుగుకుంట ఎక్కడ సావాలె. అసలు మాకు రుణమాఫీ అయితదా..? కాదా..? దీనికి ఎవరు బాధ్యత వహిస్తరో చెప్పాలె. కొందరికైతే లిస్టుల పేర్లు ఉన్నయి సరే.. పేర్లు ఉన్నోళ్లయి, లేనోళ్లయి అందరివైతే దరఖాస్తులు తీసుకుంటుండ్రు గానీ, మాకు మాఫీ అయినప్పుడే కదా మాలెక్క ఒడిసేది.

**లిస్టుల పేర్లు లేనోళ్లకు మాఫీ చేస్తరా లేదా?**

మొలంగూర్ ఇండియన్ బ్యాంకు వాళ్లు తింపుకొని తింపుకొని 70 వేలు రుణం ఇచ్చిన్రు. దాంట్ల మేం 2014 నుంచి లోన్ తీసుకుంటున్నం. ఎప్పటికప్పుడు వడ్డీ కట్టి అప్డేట్ చేసుకుంటున్నం. మాకు రుణమాఫీ కాలేదు. ఎందుకు కాలేదని మేనేజర్‌ను అడిగితే తర్వాత అయితదన్నరు. వ్యవసాయ అధికార్లను అడిగితెనేమో ఇండియన్ బ్యాంకోళ్లు అంటేనే కసురుకున్నరు. గట్టిగ అడిగితే ఏదో ఉప్పోస మాటలు చెప్పవట్టిన్రు. దీంతో రైతులం అందరం ఏకమై ఆందోళన చేసినం. అధికార్లను గట్టిగా నిలదీసినం. ప్రభుత్వం ప్రకటన చేసిందని అన్ని కాగితాలు పట్టుకొని వ్యవసాయ ఆఫీసుకు వస్తే ఇప్పుడు వాళ్ల లిస్టుల్లో మా పేర్లే లేవు. మావే కాదు, మా లెక్క వందల మంది పేర్లు లేవట! ఇప్పటికైతే దరఖాస్తులు తీసుకొని సల్లబరుస్తున్నరు. ఇప్పటికి లిస్టుల పేర్లు ఉన్నోళ్లకైతే సరే.. మరి లిస్టుల లేనోళ్ల పేర్లు ఏ యాప్ల అప్డేట్ చేస్తున్రు. వాళ్లందరికీ మాఫీ చేస్తమని సర్కారు గట్టి హామీ ఇవ్వాలె.

## ఎందుకీ 'హైడ్రా'మాలు?



**కరీంనగర్-నవభూమి** అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోవడంతో, ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను దారిమళ్లించేందుకు కాంగ్రెస్ సర్కారు 'హైడ్రా' పేరిట డ్రామాలాడుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. బీజేపీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొని మాట్లాడారు.కొన్ని రోజులుగా హైడ్రా వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే విశ్వాసం పోతున్నదని, సామాన్యులను కూడా ఇబ్బంది పెడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం వ్యాపారం చేసుకునే షాపులు, పేదల ఇండ్లను కూలుస్తున్నారని, ఇకపై ఇలా చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. హైడ్రా వ్యవహరిస్తున్న తీరు సరికాదని, అక్రమ భవనాలు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో కడుతున్న ఇండ్లకు పర్మిషన్ ఎందుకు ఇచ్చారని, ఇప్పుడెందుకు కూలుస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అతి తకువ కాలంలో ప్రజల నుంచి వ్యతిరేకత ఎదుర్కొంటున్న పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని విమర్శించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగడి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు ఆంటోనిరెడ్డి పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




**సిరిసిల్ల-నవభూమి** :మధ్యాహ్న భోజన కార్మికుల సమస్య లను పరిష్కరించాలని ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, ఏఐటీ యూసీ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట సోమవారం యూని యన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం చారు. కలెక్టరేట్ ఏవో రాంరెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన రోజు వంటలు చేయడానికి ఎవరూ లేదని, సొంత డబ్బులతో వంట పాత్రలు, గ్యాసు, సరుకులు కొను గోలు చేసి నిర్వహిస్తున్నామని తెలిపారు. బిల్లులు వచ్చిన ప్పుడే తీసుకుంటూ జీవిస్తున్నామన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నడిగొట్టు లక్ష్మీ పాల్గొన్నారు.మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమస్య లను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వ ర్యంలో ఎంఈవో రఘుపతికి సోమవారం వినతిపత్రం అంద జేశారు. ఈ నెల 30 వరకు సమస్యలను పరిష్కరించకపోతే పిల్లలకు కోడిగుడ్లు అందించబోమన్నారు. పెండింగ్ బిల్లుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## కాళోజీ సేవలు మరువలేనివి

**సిరిసిల్ల-నవభూమి** : ప్రజాకవి కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. కాళోజీ జయంతి వేడుకలను సోమవారం జిల్లా వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ భాష సంరక్షణకు కాళోజీ కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్,



# మెరుగైన వైద్య సేవలందించాలి

**కరీంనగర్-నవభూమి** : ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యులకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ దవాఖానలో సోమవారం అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. దవాఖానలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.దవాఖాన అభివృద్ధి కోసం దాతలు సహకరించాలని కోరారు. డ్రైనేజీ సమస్య, ఏసీలు, రిపేర్, ఆపరేషన్ థియేటర్ ఎక్విప్‌మెంట్, అంబులెన్స్‌లు, ఆర్వో ప్లాంట్లు, సిబ్బంది మందుల, డెడ్‌బాడీ ఫ్రీజర్ సమస్యల గురించి మంత్రి దృష్టికి సూపరింటెండెంట్ గుండా వీరారెడ్డి తీసుకెళ్లారు. మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో 150, జీజీహెచ్‌లో 350 పడకలు ఉండగా ఒక్కోసారి 700కి పైగా పేషెంట్లు ఉంటున్నారని తెలిపారు.పేషెంట్లకు అనుకూలంగా సిబ్బందిని ఇవ్వాలని, కొత్తగా నిర్మించిన వంద పడకలకు అనుమతి ఇవ్వాలని మంత్రిని కోరారు. పొన్నం వెంటనే స్పందించి 150ఏసీలు తాను ఇప్పిస్తానని,

